ఎన్యూమరేటర్ల ఇన్సెంటివ్ బకాయిలు చెల్లించాలి

ఉప్పల్: సమగ్ర కుటుంబ సర్వే ఎన్యూమరేటర్లకు ఇన్సెంటివ్ వెంటనే చెల్లించాలని లేదంటే ప్రజా సంఘాల మద్దతుతో ఆందోళన చేస్తామని సీఐటీయూ నేత వెంకన్న అన్నారు. ఈ మేరకు సమగ్ర కుటుంబసర్వేలో పనిచేసిన అంగన్‌వాడీలతో కలిసి గురువారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఇన్సెంటివ్ గురించి అడిగితే అధికారులు ‘మాకూ రాలేదని’, సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిపై అధికారులు చొరవ తీసుకుని అంగన్‌వాడీలకు ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పించకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులున్నారు.

కార్పొరేటర్ పర్యటన

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ ప్రేమ్‌నగర్ కాలనీ, హరిజన బస్తీలో గురువారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్, అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, జలమండలి డీజీఎం సాంబయ్య, ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్ సిబ్బందితో కలిసి సందర్శించారు. కాలనీలో డ్రైనేజీపనులు అసంపూర్తిగా ఉన్నాయని, కాలనీవాసులు తెలపడంతో అధికారులు తనిఖీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో ఓపెన్ నాలా, సీసీరోడ్లు, డ్రైయిన్ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈఈ శ్రీకాంతి, డీఈ రఘు, మేనేజర్ సుజయ్, ఏఈ రవలి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కాలనీ అసోసియేషన్ వాసులు, కాంగ్రెస్ నేతలు సురేందర్‌రెడ్డి, వెంకటేష్, దేవ, రాములు, గౌస్, ఇసాక్, అక్రమ్, శ్రీనివాస్, గౌస్ తదితరులున్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

మల్కాజిగిరి: మేడ్చల్ జిల్లా వివిధ మండలాల పరిధిలోని దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం మల్కాజిగిరి బాలుర పాఠశాల ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాధికారి విజయకుమారి మాట్లాడుతూ.. ప్రభుత్వం దివ్యాంగులకు చేయూతను అందిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈవో సురేష్, మురళి, అయ్యన్న తదితరులున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కుషాయిగూడ: రాష్ట్ర బడ్జెట్‌లో జీహెచ్‌ఎంసీకి రూ.3101.21 కోట్ల నిధులు కేటాయించడంపై కాంగ్రెస్ స్టాండింగ్ కౌన్సిల్‌మెంబర్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం కుషాయిగూడలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జీహెచ్‌ఎంసీ ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించేందుకు కృషిచేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

బోడుప్పల్: బీసీ రిజర్వేషన్లు, ఎస్సీవర్గీకరణ చట్టబద్ధత కల్పించిన సందర్భంగా బోడుప్పల్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం బోడుప్పల్ అంబేడ్కర్ విగ్రహం నుంచి మేడిపల్లి చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, మేడ్చల్ బీ - బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, మహిళ అధ్యక్షురాలు మమతయాదవ్, నాయకులు, నేతలు పాల్గొన్నారు.



విజయోత్సవ ర్యాలీలో వజ్రేష్‌యాదవ్, కాంగ్రెస్ నేతలు

‘పది’ విద్యార్థులకు ‘ఆల్ ది బెస్ట్’!

- ఉప్పల్ మండల పరిధిలో 31 పరీక్షా కేంద్రాలు
- పరీక్ష రాయనున్న 6000 మంది విద్యార్థులు

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు (ఫైల్)

రామంతాపూర్ : నేటి నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ఉప్పల్ మండల పరిధిలో 31 పరీక్షా కేంద్రాల్లో 6000 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉప్పల్ సర్కిల్‌లోని విద్యావేత్తలు, నిపుణులు ‘ఆల్ ది బెస్ట్’ చెబుతూ ధైర్యంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని కోరుతున్నారు.

విద్యార్థులకు గమనిక..

పదో తరగతి పరీక్షల్లో ఇంటర్ తరహా 24 పేజీల ఆన్సర్ బుక్‌లెట్ అందజేస్తారు. అదనపు షీట్లు ఇవ్వరు. పేపర్ లీకేజీలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రశ్నపత్రంపై ఈసారి క్యూఆర్ కోడ్‌తో పాటు ఒక సీరియల్ నెంబరును ప్రతి పేజీపైన ముద్రిస్తున్నారు. పరీక్షలు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. అయితే 5 నిమిషాల వరకు ఆలస్యమైన విద్యార్థులను పరీక్షా కేంద్రాలోకి అనుమతిస్తారు.

హాల్ టికెట్ డౌన్‌లోడ్..

కొంత మంది విద్యార్థులు హాల్ టికెట్ పోగొట్టుకున్న లేదా పూర్తి ఫీజు చెల్లించలేదని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు హాల్ టికెట్ ఇవ్వడానికి నిరాకరించినా హాల్ టికెట్‌ను వెబ్‌సైట్ హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

విద్యార్థులు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- పరీక్షకు వెళ్లే ముందు హాల్ టికెట్ ఓసారి చెక్ చేసుకోవాలి. టైమ్ టేబుల్‌ని ఒకటి రెండుసార్లు చూసుకోవాలి.
- పరీక్ష కేంద్రానికి కనీసం 30 నిమిషాల ముందు చేరుకోవాలి. ఆత్మవిశ్వాసంతో ఉండాలి. మిమ్మల్ని మీరు తప్పుదారి పట్టించుకోకూడదు. పరీక్ష రాసేటప్పుడు ఇతరులకు సహాయం చేయొద్దు.
- ప్రత్యామ్నాయాలను అదనపు పెన్ను, స్కేల్, రబ్బర్, షార్ప్‌నర్, కంపాస్ బాక్స్, పెన్సిళ్లను ఓసారి చూసుకోవాలి.
- దయచేసి అవాంఛిత కాగితాలను వెంట తీసుకెళ్లకూడదు. ప్రశ్నలకు సంబంధం లేని ఎలాంటి అంశాలను పేపరుపై రాయకండి.
- పరీక్షలకు వచ్చే ముందు కొంతైనా అల్పాహారం తప్పకుండా తీసుకోండి. - పరీక్ష రాయడంలో బ్లూ బాల్ పెన్నును మాత్రమే ఉపయోగించండి. పూర్తి సమాధాన పత్రంలో ఒకే రకమైన పెన్ను ఉండేలా చూసుకోవాలి.
- సాధ్యమైతే మీ జవాబుకు మద్దతు ఇవ్వడానికి ఫ్లో ఛార్జ్‌లను గీయండి. ప్రశ్న పత్రాలు, సూచనలను పూర్తిగా చదవండి.
- దీర్ఘ, చిన్న సమాధానాల కోసం పదాల పరిమితిని పాటించండి. పరీక్ష రాయడంలో సమయ పాలనను అనుసరించండి.
- హైలైట్ చేయడం ద్వారా ముఖ్యమైన అంశాలను కింద లైన్ చేయండి. తగినంత మార్జిన్ ఇవ్వండి లేదా వదిలేయండి.
- సమాధానాలు రాసే ముందు విభాగాలు, ప్రశ్న సంఖ్యను పేర్కొనండి. అన్ని సమాధానాలను పూర్తి చేసిన తర్వాత సమీక్షించండి.
- దయచేసి సమయానికి ముందే హాల్ నుంచి బయటకు వెళ్లకండి, మీ సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోండి.

ప్రైవేట్ స్కూల్ సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తి..



ఉప్పల్ మండల పరిధిలో పదో తరగతి పరీక్ష కేంద్రాలుగా ఏర్పడిన గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు నిరంతర విద్యుత్ సరఫరా, గాలి, వెలుతురు వచ్చేలా పరీక్ష కేంద్రాల్లో ఫ్యాన్లు అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశాం.

– వెంకటేశ్వర్లు, ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

మౌలాలి: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డిని ఎస్‌ఎన్‌డీపీ అధికారులు తన క్యాంపు కార్యాలయంలో గురువారం కలిశారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ మెయిన్‌రోడ్ నుంచి డాక్టర్ కృష్ణనగర్ మీదుగా బండ చెరువులో కలిసే బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులను రూ.1.75కోట్లతో చేపట్టనున్నట్టు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు సూచించారు. డీఈఈ సందీప్, ఏఈఈ వశిష్ట, జేఏసీ నేత వెంకన్న, అమీనుద్దీన్, బాగ్యానందరావు, నవాబ్, దినేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసిన ఎస్‌ఎన్‌డీపీ అధికారులు

ఎంపీ ఈటలకు శుభాకాంక్షల వెల్లువ



ఎంపీ ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాటిపల్లి రవీందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా శామీర్‌పేట్‌లోని నివాసంలో ఎంపీ ఈటల రాజేందర్‌కు నాచారం డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నేత కాటిపల్లి రవీందర్‌రెడ్డి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, శ్రవణ్‌గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, తదితరులున్నారు.

మల్కాజిగిరి: ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్పొరేటర్లు శ్రవణ్, సునీతాయాదవ్ జిల్లా నాయకుడు బాలచందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ : మల్కాజిగిరి ఎంపీ ఈటల జన్మదినం సందర్భంగా రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ఎంపీ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నేతలు బండారు వెంకటరావు, కుమారస్వామి, నారాయణదాసు, తిరుపతయ్య ఉన్నారు.

బీజేపీలో రగిలిన అసమ్మతి!

పార్టీ పదవులకు రాజీనామా చేసిన సీనియర్ నేతలు

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ బీజేపీలో అసమ్మతి రగిలింది. తమకు సమాచారం లేకుండా సర్కిల్ పరిధిలో సీనియర్, అర్హులను పక్కన పెట్టి డివిజన్ అధ్యక్ష పదవులను ఏక పక్షంగా కట్టబెట్టడంపై సీనియర్ నేతలు భగ్గుమన్నారు. ఈ మేరకు గురువారం చిలుకానగర్ డివిజన్‌లో సమావేశం ఏర్పాటు చేసి తమ పార్టీ పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. డివిజన్ అధ్యక్ష పదవులు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. పార్టీ నియమావళికి విరుద్ధంగా జరిగిన ఎన్నికను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. తిరిగి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పర్వేష్ సింగ్, శ్రీనివాసశర్మ, రామరాజు, పార్టీ సీనియర్ నేతలు తదితరులున్నారు.



చిలుకానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ సీనియర్ నేతలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌లో రూ. కోటితో నిర్వహించతలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిలుకానగర్ డివిజన్‌లో అనేక అభివృద్ధి పనుల చేపట్టినట్లు వివరించారు. బ్యాంక్ కాలనీలో రూ.80 లక్షలతో వర్షపు నీటి కాలువ పనులు, కల్యాణపురి ఇందిరానగర్ కాలనీలో నూతన బోరుమోటార్ పనులు, హైకోర్టు కాలనీ నుంచి కావేరినగర్ వరకు మేజర్ నాలా డీసిల్టింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బస్తీలు, కాలనీలను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఓపెన్‌జిమ్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ.. అడిగిన వెంటనే నిధులను అందజేయడానికి కృషిచేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, జీహెచ్‌ఎంసీ అధికారులు తదితరులున్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి, తదితరులు

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

అల్వాల్: నియోజకవర్గంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి చర్చించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం, సీఆర్‌ఎంపీ రోడ్లు, జీహెచ్‌ఎంసీ రోడ్లు, అదనంగా మిలటరీ ఏరియాలో రోడ్లు వేయాలని కోరుతూ ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రతిపాదనలు అందజేశారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.



సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఉచిత వైద్య శిబిరం



అల్వాల్: యాప్రాల్ లక్ష్మీనారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య, కంటి శిబిరం నిర్వహించారు. స్థానిక కాలనీవాసులు, పాఠశాలల విద్యార్థులకు పలు పరీక్షలు చేశారు. కార్పొరేటర్లు మీనాఉపేందర్‌రెడ్డి, శ్రావణ్‌లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. నిర్వాహకులు డాక్టర్ సత్యనారాయణబాబు, ధనలక్ష్మి, ఆదిత్య, సుధాకర్, వెంకటేష్, నవీన్, వినయ్, కుమారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కో- ఆర్డినేటర్ల నియామకం



మందకృష్ణ మాదిగతో యాకస్వామి

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో - ఆర్డినేటర్లుగా నాచారం డివిజన్‌కు చెందిన యాకస్వామి, ఏర్పుల నాగరాజులు నియమితులయ్యారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మేడ్చల్, మల్కాజిగిరి అధ్యక్షుడు ప్రణయ్‌కుమార్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

కుషాయిగూడ: మీర్‌పేట, హెచ్‌బీకాలనీ డివిజన్ అధ్యక్షులు రామ్‌ప్రదీప్ ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన మహిళలకు ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా కుట్టుమిషన్లు అందజేశారు. నాయకులు బ్రహ్మచారి, వెంకన్నగౌడ్, నర్సింగ్, బాలరాజు, సాయిపవన్, మురళీచారి, చంద్రశేఖర్,మురళీ, క్రాంతి, ప్రవీణ్‌గౌడ్, యాదగిరి, జాన్ తదితరులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్లు అందజేస్తున్న ఎంపీ ఈటల

పారిశుద్ధ్య పనులపై సమీక్ష

మల్లాపూర్: పారిశుద్ధ్య పనులపై కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ నాచారం వార్డు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాచారంలో కార్మికులు సరిగ్గా పనిచేయడం లేదనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. పనిచేయాలని వారిని వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్‌కు సూచించారు. రంజాన్ సందర్భంగా మజీద్, ఈద్గాలను శుభ్రం చేయాలని సూచించారు. కార్మికులకు అందాల్సిన సేఫ్టీ కిట్ల గురించి ఎమ్మెల్యేతో మట్లాడి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎస్‌ఎఫ్‌ఏలు, జవానులు తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య పనులపై సమీక్షిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

ప్రత్యేక అవసరాల చిన్నారులకు ఉచిత దంత పరీక్షలు



ప్రత్యేక అవసరాల చిన్నారులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అల్వాల్: నేరేడ్‌మెట్‌లోని డాక్టర్ వంశీస్ యూనివర్సల్ డెంటల్ ఆసుపత్రిలో గురువారం అనురాగ్ ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాలలో డౌన్ సిండ్రోమ్ ఉన్న పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీ మాట్లాడుతూ.. డౌన్ సిండ్రోమ్ ఉన్న పిల్లలు వివిధ కారణాలతో అనేక దంత సమస్యలకు గురవుతారని, వాటిలో దంతాలు సాధారణం కంటే ఆలస్యంగా వచ్చినా దానివల్ల ఇతర సమస్యలు వస్తాయన్నారు. క్రమం తప్పకుండా దంతపరీక్షలు, శుభ్రపరచడం వల్ల దంత సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చన్నారు. అనంతరం పిల్లలకు టూత్ పేస్ట్, ప్రత్యేక టూత్ బ్రష్‌లు, మౌత్ వాష్ కలిగిన కిట్లను డాక్టర్ వంశీ అందజేశారు. అనురాగ్ ఫౌండర్ డాక్టర్ రామ్, మంజుల, కుమారస్వామి, మనోజ్, డాక్టర్ శివ, డాక్టర్ అనూష, డాక్టర్ ప్రతిభ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

గౌతంనగర్: అర్హులైన వారు సీఎం రిలీఫ్‌ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్‌కు చెందిన వైష్ణవి దేవి, కిరణ్, శ్రీదేవి, ఎలోన్‌లకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్ తదితరులున్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

ఎలివేటెడ్ కారిడార్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

మేడ్చల్,మల్కాజిగిరి అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



అల్వాల్: రాజీవ్ రహదారి ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం కాగా.. భూసేకరణ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. గురువారం అల్వాల్‌లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నిర్వాసితుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ శంకర్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్ మనోహర్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రాములు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ శంకర్‌కుమార్‌లు మాట్లాడుతూ.. ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు మొత్తం 18 కిలోమీటర్ల పొడవునా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో పాటు జిల్లా పరిధిలో లోతుకుంట, అల్వాల్, హకీంపేట, పోతాయిపల్లి, తూంకుంట గ్రామాల్లో 12 కిలోమీటర్లు 200 ఫీట్ల వరకు రోడ్డు వైండింగ్ కోసం నిర్మాణాలను తొలగించాల్సి వస్తుందన్నారు.

బాధితులకు పరిహారం..

భూసేకరణ ద్వారా నిర్వాసితులైన 43 బాధిత కుటుంబాలకు తగిన పరిహారం, సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చడానికి ఆర్‌అండ్‌ఆర్ కింద తాజాగా 64 యూనిట్లను ఎంపిక చేశారు. భార్యభర్తలను కలిపి ఓ యూనిట్, మేజర్లుగా ఉన్న కుటుంబ సభ్యులను ఒక యూనిట్ కింద తీసుకుంటామన్నారు. ఒక్కొక్కరికి రూ.6.36 లక్షలను చెల్లిస్తామన్నారు.

33 ఫ్లాట్ల తొలగింపు..

అల్వాల్ సత్యా కాంప్లెక్స్‌లో దాదాపు 33 ఫ్లాట్లను రోడ్డు విస్తరణలో తొలగించాల్సి వస్తుందని, ఇందులో కేవలం ఆర్‌అండ్‌ఆర్ కింద 13 మంది పేర్లు ఉన్నాయన్నారు. మరో 20 మంది పేర్లు లేవని గ్రామసభలో బాధితులు తెలపడంతో సర్వే చేయించి మిగతా వారి పేర్లను నమోదు చేస్తామని హామీ ఇచ్చారు.

100కు పైగా కుటుంబాల నివాసం..

సత్యా కాంప్లెక్స్‌లో దాదాపు 100 కు పైగా కుటుంబాలు నివసిస్తున్నాయని, 33 ఫ్లాట్లు తొలగించే క్రమంలో మిగతా ఫ్లాట్లు దెబ్బతింటాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. నిర్వాసితులకు తగిన న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రజలు భయపడే అవసరం లేదని తగిన న్యాయం చేసేలా అధికారులు తోడు ఉంటారని వారు స్పష్టం చేశారు. అల్వాల్, లోతుకుంట ప్రజలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆత్మబంధువు సీఎం రేవంత్‌రెడ్డి

- ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరమేశ్వర్‌రెడ్డి
- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం



ఉప్పల్ చౌరస్తాలో కాంగ్రెస్ నేతలు

మల్లాపూర్/ ఉప్పల్: 30 ఏళ్లుగా సాధ్యం కాని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సీఎం రేవంత్‌రెడ్డితోనే సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంపు ఈ రెండు చారిత్రాత్మకమైన బిల్లులకు ఆమోదం తెలపడంపై హర్షిస్తూ గురువారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయికిరణ్‌గౌడ్, నెమలి అనిల్, అంజయ్య, ఉమేష్‌గౌడ్, రాజు, పీజీ సుదర్శన్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్వీ కిట్టు, బాలరాజ్‌గౌడ్ తదితరులున్నారు.

నాచారంలో...

కులగణన చేయడంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుతో నాచారం డివిజన్‌లో గురువారం వీఎస్.ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు క్రిష్టారెడ్డి, హెచ్‌ఆర్.మోహన్, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, రాంరెడ్డి, ప్రేమ్ కుమార్, మహేష్‌యాదవ్, వెంకటేష్ పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హర్షం

రామంతాపూర్ : బీసీ కులాలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా గురువారం ధీట్ల మల్లయ్య సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్, బీసీ కుల సంఘాల జేఏసీ ప్రతినిధులు తదితరులున్నారు.



మల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ రజిత తదితరులు



సీఎం రేవంత్‌రెడ్డితో మల్లయ్య

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR
G.W.O.P.NO. 09 OF 2025

Between:
S.Vennila. ....Petitioner
AND
Sri. Aruvumani Aranganathan& All Concerned ...Respondents

PUBLIC NOTICE

To,
THE ALL CONCERNED ...Respondent No.2

Please take the notice that the petitioner has filed the above G.W.O.P for seeking the permission of the Hon'ble court to permit the petitioner being the natural mother and guardian of the minor two children, Kum. Sakthivel Reena, aged 16 years (Date of Birth: 17-01-2009) and a minor son Master. Vairaiyagoduder Abishek aged 15 years (Date of Birth: 15-05-2010), to alienate the petition schedule property on their behalf of to any third parties for the welfare of her two children,as her husband Late. Vairaiyagoduder Sakthivel@Sakthivel died on 22-04-2019 by leaving the petitioner as his wife and the two minor children behind him, and the matter is posted on dated 01-04-2025 for appearance of the parties, if any having objections, hence, it is directed to appear before this Hon'ble Court on dated 01-04-2025 at 10.30 am, failing which the matter will be decided on the merits of the case.

PETITION SCHEDULE OF PROPERTY

All that the open Plot No.106 Southern Part, VLTN No.2119701377, in Survey No.130, admeasuring 100Sq.Yards or 83.6 Sq.Mtrs., Situated at chengicherla village, Boduppal Municipal Corporation, Medipally Mandal, Medchal-Malkajgiri District, under SRO Narapally and is bounded by: NORTH :: Plot No.106 Northern Part, SOUTH :: Plot No.109, EAST :: Plot No.107, WEST :: 25' Wide Road

// BY THE ORDER OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, R.R DISTRICT //
Sd/- M/s. BALLA RATNA KUMAR
RAMAVATH JAGAN LAL
MADEM LINGAIAH, Advocates,
Counsel for the petitioner
Cell: 8919777636